# నేటి తరం

తెలుగు దినపత్రిక — అన్నీ వాస్తవాలే

శనివారం డిసెంబర్ 6 2025 | సంపుటి :03 | సంచిక : 139

Hyderabad,,karimnagar,khammam,Nalgonda,Nizamabad, Warangal,Mahabubnagar,Rangareddy,Medak,Adilabad

సంపాదకులు : బొమ్మ అమరేందర్ | పేజీలు : 08 | వెల -6-

Follow : www.netitharam.com









# ఏకగ్రీవాలు సరే.. వేలం పాటలేమిటి?

## సర్పంచ్ పదవులు అగ్రాస్ పాడడమేమిటి?

## కోటి రూపాయలకు పదవులుకొనడం ఏమిటి?

## ప్రజాస్వామ్య మూల సిద్ధాంతాలకు విరుద్ధం!

## ఎన్నికల నియమావళికి వ్యతిరేకం.

- అయినా ఆగడం లేదు...కొనుగోలు ఆపడం లేదు.
- ఎన్నికల సంఘం ఎందుకు పట్టించుకోవడం లేదు?
- అక్కడ ఇప్పటికే చాలా వరకు వేలం పాటలు పూర్తయినట్లు వార్తలు వస్తున్నాయి.
- ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎన్నుకునే ముసుగులో పదవులుకొంటున్నారు.
- ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు.
- ధన వంతులు చేతుల్లో పంచాయితీలను పెడుతున్నారు.
- ఇది గ్రామాలకు కూడా శ్రేయస్కరం కాదు.
- భవిష్యత్తులో మోసాలకు దారి తీసే ప్రమాదం వుంది.
- ప్రజల మాటలకు విలువ లేకుండాపోతుంది.
- ఓట్లనుకొనడం ఎంత నేరమో! వేలం కూడా అంతే!!
- గ్రామాభివృద్ధి చేయాలనుకుంటే పదువులే అవసరం లేదు.
- ప్రజాసేవ అంటే పదవులు, రాజకీయాలే మార్గం కాదు.
- గ్రామాభివృద్ధి ముసుగులో పదవులు కొనుగోలు చేయడం సరైంది కాదు.
- ప్రజలు కూడా దీనిని అంగీకరించడం వల్ల మేలు జరిగేదేమీ వుండదు.
- ఐదేళ్లు ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోతారు.
- గ్రామాభివృద్ధిపై సర్పంచ్‌ను నిలదీసే నైతికత వుండదు.

**సర్పంచ్** పదవి అంటే ఆశామాషీ పదవి ఏమీ కాదు. దేశానికి ప్రథమ ఓటరు రాష్ట్రపతి ఎలాగో, గ్రామానికి ప్రథమ ఓటరు సర్పంచ్. ఆ సర్పంచ్‌కు రాజ్యాంగం ప్రకారం వున్న విలువ అంతా ఇంతా కాదు. ఒక గ్రామానికి రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి ఎవరు వచ్చినా ఆ సభకు అధ్యక్షత వహించే అధికారం ఒక్క సర్పంచ్‌కే వుంటుంది. దానికి అంత ప్రాధాన్యత వుంది. లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీ, మండలి, జిల్లా పరిషత్, మండల పరిషత్ సభలు ఎలాగో గ్రామ సభ కూడా అలాంటిదే. గ్రామ సభ అంటే ఆ గ్రామ ప్రజలు ఎన్నుకునే సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులే కాదు, గ్రామ ప్రజలందరూ కలిసి నిర్వహించుకోవడం దాని ప్రత్యేకత. ప్రతి ఏడాదికి రెండుసార్లు ఖచ్చితంగా గ్రామ సభ జరగాలి. గ్రామాభివృద్ధి వివరాలు ప్రజలు తెలియజేయాలి. ఆదాయ వ్యయాలు ప్రజల ముందు వుంచాలి. అలాంటి పంచాయితీకు జరగాల్సిన ఎన్నికలు పక్కదారి పడుతున్నాయి. వేలం పాటలు జరుగుతున్నాయి. పంచాయితీ ఎన్నికల్లో ఏక కొన్ని గ్రామాలలో ఏకగ్రీవాలు బాగానే జరుగుతున్నాయి. ఇది మంచి పరిణామమే..కాని ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఇది కూడా కొంత విరుద్ధమే. ఎన్నికలంటేనే ప్రజలు తమ నాయకుడిని ఎన్నుకోవడం. అందరి ఆమోదంతో ప్రజా ప్రతినిధినికి ఎంపిక చేసుకోవడం. ఏక గ్రీవం కూడా అందులో ఒక భాగమే. ప్రజామోదంలో కూడా సింహబాగమే. కాని ఇటీవల సర్పంచ్ పదవులు వేలం పాట ద్వారా పొందుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఏకగ్రీవాలు సరే..వేలం పాటలేమిటి? ప్రశ్న ప్రజాస్వామ్య వాదులనుంచి ఉత్పన్నమౌతోంది. సర్పంచ్ పదవి అనేది గ్రామంలోని ప్రజలందరూ కలిసి ఎన్నుకోవాలి. అంతే కాని ఎవరి వద్ద డబ్బుంటే వారు ఆ పదవిని కొనుగోలు చేసుకునేది కాదు. కేవలం డబ్బు వుండి ఆ పదవిని అగ్రాస్ ద్వారా పొందిన వ్యక్తికి సత్ ప్రవర్తనలేకుంటే గ్రామం పరిస్థితి ఏమిటి? గ్రామా సమస్యలు ఎలా తీరుతాయి. గ్రామంలో అనేక రకాల




నేటి తరం చీఫ్ ఎడిటర్
బొమ్మ అమరేందర్
9676788706


సమస్యలుంటాయి. వాటిని ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తి నిత్యం అందరికీ అందుబాటులో వుంటారు. కాని ఆ పదవిని కొనుగోలు చేసిన వ్యక్తి ప్రజలను బానిసలుగా చూసే అవకాశం లేకపోలేదు. ప్రజలను చిన్న చూపు చూడకుండా వుండరు. అలాంటి వ్యక్తిని ఏ ఒక్కరు అభివృద్ధి మీద నిలదీసే శక్తికి కోల్పోతారు. అనుక్షణం ఆ వ్యక్తికి భయపడుతుంటారు. అందుకేసర్పంచ్ పదవులు అగ్రాస్ పాడడమేమిటి? అనే ప్రశ్న ఉత్పన్నమౌతోంది. సర్పంచ్ పదవిని కొన్ని గ్రామాలలో కోటి రూపాయలకు పదవులుకొనడం ఏమిటి? ఇది ప్రజాస్వామ్య మూల సిద్దాంతాలకు విరుద్ధం! అనేది ప్రజలు కూడా తెలుసుకోవాలి. ప్రజలకు ప్రజాస్వామ్య వాదులు అవగాహన కల్పించాలి. సర్పంచ్ పదవులు వేలం పాటలో కొనుగోలు చేయడం అనేది ఎన్నికల నియమావళికి వ్యతిరేకం. ఎన్నికల చట్ట ప్రకారం నేరం అనే విషయం తెలియక కొందరు చేస్తున్నారు. దానికి ప్రజల ఆమోదం వుందనుకుంటున్నారు. కాని అది సరైంది కాదు... అయినా ఆగడం లేదు...కొనుగోలు ఆపడం లేదు. ఎన్నికల సంఘం ఎందుకు పట్టించుకోవడం లేదు? దీనిపై ఎన్నికల సంఘం సందించాల్సిన అవసరం వుంది. అక్కడ ఇప్పటికే చాలా వరకు వేలం పాటలు పూర్తయినట్లు వార్తలు వస్తున్నాయి. ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎన్నుకునే ముసుగులో పదవులుకొంటున్నారు. ఇలా వేలం పాటలో సర్పంచ్ పదవిని కొనుగోలు చేస్తే ప్రజాస్వామ్య స్ఫూర్తి మంటగలుస్తుంది. ధన వంతులు చేతుల్లో పంచాయితీలను పెడుతున్నామనే విషయాన్ని ప్రజలు మర్చిపోతున్నారు. ఇది గ్రామాలకు కూడా ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. భవిష్యత్తులో మోసాలకు దారి తీసే ప్రమాదం వుంది. ప్రజల మాటలకు విలువ లేకుండాపోతుంది. ఓట్లనుకొనడం ఎంత నేరమో! వేలం కూడా అంతే!! గ్రామాభివృద్ధి చేయాలనుకుంటే పదువులే అవసరం లేదు. ప్రజాసేవ అంటే పదవులు, రాజకీయాలే మార్గం కాదు. గ్రామాభివృద్ధి ముసుగులో పదవులు కొనుగోలు చేయడం సరైంది కాదు. ప్రజలు కూడా దీనిని అంగీకరించడం వల్ల మేలు జరిగేదేమీ వుండదు. ఐదేళ్లు ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోతారు. గ్రామాభివృద్ధిపై సర్పంచ్‌ను నిలదీసే నైతికత వుండదు. ప్రజలు ఓటు ద్వారా ఎన్నుకునే సర్పంచ్ మాత్రమే పాదర్శకమైన పాలన అందిస్తారు. లేకుంటే అవకతకలకు పాల్పడతారు? ఎంత ధనవంతుడైనా ఉచితంగా డబ్బులు పారేయడు. నిజంగా ప్రజా సేవ చేయాలనుకునే వ్యక్తి దాని ముసుగులో పదవులు కోరుకోడు. పదవీ కాంక్ష వుందంటేనే వాళ్లు రాజకీయనాయకులౌతారు. సామాజిక ముసుగులో దోపిడీకి వస్తున్నట్లు ప్రజలు తెలుసుకోవాలి.



## ఉష్ణోగ్రతలు

| | కనిష్ట | గరిష్ట |
|---|---|---|
| Hyderabad | ~24 °C | ~28°C |
| Warangal | ~24 °C | ~26' °C |
| Karimnagar | ~26 °C | ~29 °C |
| Rangareddy | ~26°C | ~28 °C |
| Khammam | ~24 °C | ~26 °C |
| Mahabubnagar | ~24°C | ~28 °C |
| Nalgonda | ~25 °C | ~28 °C |
| Nizamabad | ~22°C | ~27 °C |



## కోడిగుడ్ల ధరలు

హెూల్‌సేల్ నెక్ / రిటైల్-

**Hyderabad**

Per piece: ₹ 5.35
Per 100 pieces: ₹ 535
Per dozen: ₹ 64.2

**warangal**

Per piece: ₹ 5.37
Per 100 pieces: ₹ 537
Per dozen: ₹ 64.44

# పలు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

## రద్దీ దృష్ట్యా టిటిడి కీలక నిర్ణయం



2లో

# పోలీసుల చేతికి చిక్కిన హవాలా ముఠా..
# రూ. 4 కోట్లు స్వాధీనం



**హైదరాబాద్:**
హవాలా ముఠాను బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఏడాది కాలంగా తప్పించుకుని తిరుగుతున్న ఈ ముఠాలోనిఇద్దరు సభ్యులను పోలీసులు గురువారం(డిసెంబర్ 5వ తేదీ) అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో కీలకంగా ఉన్న ప్రకాష్ ప్రజాపతి(30), ప్రజ్ఞేశ్ కీర్తిభాయ్ ప్రజాపతి(28)లను ఇద్దర్ని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 4 కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఈ మేరకు నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాల్ మీడియా సమావేశంలో హవాలా నిందితుల్ని అరెస్ట్ చేసిన విషయాన్ని స్పష్టం చేశారు.
గతేడాది డిసంబర్ 7వ తేదీన నాగోల్‌కు చెందిన వి విశ్వనాథ్ చారీ అనే వ్యక్తి .. తన స్నేహితులతో కలిసి రూ. 50 లక్షలను మోసపోయినట్లు బోయినపల్లి పోలీస్ స్టేషనల్‌లో ఫిర్యాదు చేశారు. క్యాష్‌ను ఆర్టీజీఎస్‌లో మార్చుతామని వారు నమ్మబలికి విశ్వనాథ్ చారీని మోసం చేశారు హవాలా కేటుగాళ్లు. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎట్టకేలకు హవాలా ముఠా సభ్యుల్లో ఇద్దర్ని అరెస్ట్ చేసి భారీ మొత్తాన్ని రికవరీ చేశారు. నిందితులిద్దరూ గుజరాత్‌కు చెందిన వారే. వీరు నగదును మార్చడాన్ని వ్యాపారంగా చేసుకుని ఇలా మోసాలకు పాల్ప డుతున్నారు. ఈ క్రమంలోనే విశ్వనాథ్ చారీ, ఆయన స్నేహితుల్ని బురిడీ కొట్టించి రూ. 50 లక్షలు దోచుకున్నారు. అయితే వీరి కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు.. హుండాయ్ క్రెటా కారులో వెళుతున్న సమయంలో వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసులో ఉన్న ఇద్దరు నిందితుల్ని పట్టుకున్న టీమ్‌ను నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాల్ అభినందించారు. తాము దోచుకున్న నగదు రూ. 4.05 కోట్లను నాగ్‌పూర్ నుండి బెంగళూరుకు హవాలా రూపంలో బదిలీ చేయడంలో తన ప్రమేయం ఉందని ప్రకాష్ ప్రజాపతి విచారణలో అంగీకరించాడు.

# తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమిట్ కీలకపాత్ర
## - సోనియాగాంధీ



**హైదరాబాద్:**
తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమిట్ కీలక పాత్ర పోషించనుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోనియాగాంధీ సందేశం పంపించారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా తన సందేశంలో పేర్కొన్నారు.తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహించనున్నందుకు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియాగాంధీ అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొననున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



# సీఎం రేవంత్ ఆదేశిస్తే రాజీనామా
## - ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్:**
ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ.1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

3లో



# నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు

- ఫ్మామ్‌హౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు
- వరివేస్తే ఉరి అని రైతులను బెదరించారు
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం
- రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం
- రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**వరంగల్,డిసెంబర్5 :**
బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్లుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమి ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు.

మిగతాది 3 లో

## ప్రతి పేదవాడికి
# ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

» అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
» హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
» మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్5:**
తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు.

మిగతాది 3 లో



# కోకాపేటలో నాలుగో విడత వేలం.. రూ.3,862 కోట్లు దాటిన హెచ్ఎండీఏ ఆదాయం

# సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్

**హైదరాబాద్,డిసెంబర్5 :**
సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది.



3లో..



# పవన్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా
## - మంత్రి కోమటిరెడ్డి

**ఉండవల్లి:**
చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. "పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్" అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.



3లో

# హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్:**
హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈక్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ కోర్టుకు వచ్చారు.


**అసలేం జరిగిందంటే..**
హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ ఎ.సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



# శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఉద్రిక్తత

**హైదరాబాద్:**
శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

3లో..



# నాలుగు రోజుల్లో రూ.600కోట్ల లిక్కర్ తాగారు..
## తెలంగాణలో రికార్డు స్థాయిలో అమ్మకాలు



మిగతాది 3లో

## గురువును దైవంగా భావించే
# సంస్కృతి మనది

» మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ
» చదువుకు మీడియం అడ్డంకి కాదు
» చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్

**పల్నాడు,డిసెంబర్5 :**
గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదల్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాద్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

# సీఎం రేవంత్ ఆదేశిస్తే రాజీనామా

రెండోవపేజీ తరువాయి

అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు. "రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తాను. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుంది" అని దానం నాగేందర్ అన్నారు.

# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

రెండోవపేజీ తరువాయి

ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం

ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంధాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థులోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికి పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పిన హైడ్రా కమిషనర్

రెండోవపేజీ తరువాయి

దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది.

ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

# నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రెండోవపేజీ తరువాయి

వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా

ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ-నర్సంపేట-మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట- పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

రెండోవపేజీ తరువాయి

రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఉద్రిక్తత

రెండోవపేజీ తరువాయి

ఇండిగో ఎంక్వైరీ ఆఫీస్ లోపలికి వెళ్లేందుకు ప్రయాణికులు ప్రయత్నించారు. కస్టమర్ సర్వీస్ రూమ్ డోర్లు బాదుతూ సిబ్బందిని ప్రయాణికులు నిలదీశారు. ఇండిగో ఎయిర్ లైన్స్ సిబ్బంది, ప్రయాణికులకు మధ్య వాగ్వివాదం జరిగింది.

నిన్న మధ్యాహ్నం నుంచి ఇక్కడే ఉన్నాం.. స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదంటూ ఇండిగో సిబ్బందిపై ప్రయాణికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టెన్షన్ వాతావరణ నెలకొనడంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు రంగ్ర ప్రవేశం చేశారు. పోలీసులు, ప్రయాణికులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఇండిగో యాజమాన్యం కనీస వసతులు కూడా కల్పించడం లేదంటూ ప్రయాణికుల ఆందోళనకు దిగారు. బోర్డింగ్ పాస్ పూర్తయిన తర్వాత ఫ్లైట్ క్యాన్సిల్ అని చెప్తున్నారంటూ మండిపడ్డారు. తమ లగేజ్ అడిగితే ఇక్కడ ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదంటూ ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండిగో కస్టమర్ సర్వీస్ కనీస స్పందన లేదని.. గంటలు గంటలు నిల్చున్న సమాధానం చెప్పట్లేదని.. చిన్నారులకు కనీసం నీళ్లు కూడా ఇవ్వట్లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# నాలుగు రోజుల్లో రూ.600కోట్ల లిక్కర్ తాగారు..

రెండోవపేజీ తరువాయి

తెలంగాణలో మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగాయి. కేవలం నాలుగు రోజుల్లో రూ. 600కోట్లు లిక్కర్ తాగారు మనోళ్లు. డిసెంబర్ 1 నుంచి 4 వరకు భారీగా అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే 107 శాతం లిక్కర్ సేల్స్ పెరిగాయి. గమ్మత్తయిన విషయం ఏంటంటే.. చలికాలంలో కూడా బీర్ల అమ్మకాలు భారీగా ఉండటం.

ఎండాకాలంలో బీర్ల అమ్మకాలు ఎక్కువగా ఉంటాయి.. కానీ పొద్దున, రాత్రి చలి విపరీతంగా సమయంలో కూడా అత్యధికంగా బీర్లు అమ్ముడయ్యాయి. నాలుగు రోజుల్లో 5.89లక్షల కేసుల బీర్లు తాగారట .గతేడాది ఇదే సమయంలో కేవలం 4లక్షల 29కేసుల బీర్లు మాత్రమే అమ్ముడయ్యాయని ఎక్సైజ్ డిపార్టుమెంట్ లెక్కలు చెబుతున్నాయి. కొత్త మద్యం పాలసీ, ఊర్లలో సర్పంచ్ ఎన్నికల సందర్బంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగినట్లు ఎక్సైజ్ అధికారులు అంటున్నారు.

ఇంతకుముందు దసరా సందర్భంగా కూడా తెలంగాణలో మద్యం అమ్మకాలు రికార్డు సృష్టించాయి. దసర పండుగా, గాంధీ జయంతి రెండూ ఒకే రోజు వచ్చినప్పటికీ మద్యం అమ్మకాల జోరు తగ్గలేదు. దసరా పండుగకు రూ.419 కోట్లు మద్యం తాగేశారు మనోళు

# పోటీపరీక్షలకు సిద్ధం కండి త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం

**- రాజకీయాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**- నిరుద్యోగులకు సిఎం రేవంత్ కీలక సూచన**

నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని.. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చెప్పారు. పంచాయితీ ఎన్నికల కోసం చదువుకున్న యువత సమయం వృధా చేసుకోవద్దని సూచించారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయొచ్చని.. వయోపరిమితి దాటితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలని.. చదువుకుంటేనే మీ పిల్లలు.. కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.508 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. వరంగల్ పర్యటనకు వస్తే స్ఫూర్తి కలుగుతుందన్నారు. పోరాట యోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని.. కానీ గత పాలకులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నరు.. కార్లు కొన్నారు.. పదేండ్లు పాలించిన వాళ్లే ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు పదేండ్లలో ఏమీ రాలేదన్నారు. వరి వేస్తే ఉరి అని ఆనాడు కేసీఆర్

అన్నారు.. కానీ మేం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దుక్కిదున్నే ప్రతి రైతుకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని.. ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. రెండేండ్ల క్రితం గడీలను కూల్చి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని.. పదేండ్లు దోచుకున్న వారి గడీలకు కరెంటు పీకేశామన్నారు. మార్చి 31లోపు వరంగల్ ఎయిర్ పోర్టు పనులు స్టార్ట్ చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోపు మమునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ పూర్తి అవుతుందని చెప్పారు. పదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజైనా వరంగల్ ఎయిర్ పోర్టు గురించి ఆలోచించాడా అని ప్రశ్నించారు. విదేశాలలో చదువుకున్నామని పొడుగుపొడుగు మాటలు చెప్పే వాళ్లకు తెలంగాణలో రెండవ ఎయిర్ పోర్టు తేవాలనే సోయి ఎందుకు లేదని నిలదీశారు.

# సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

రెండోవపేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు ్÷రిరజన్, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

# కోకాపేటలో నాలుగో విడత వేలం.. రూ.3,862 కోట్లు దాటిన హెచ్ఎండీఏ ఆదాయం

రెండోవపేజీ తరువాయి

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కోకాపేటలోని నియోపోలిస్‌లో వేలంపాటను విజయవంతంగా పూర్తి చేసింది. వేలంలో ఈసారి హెచ్ఎండీఏ ఆదాయం రూ.3,862 కోట్లు దాటింది. నియోపోలిస్ స్థలాలకు భారీగా డిమాండ్ ఉండటంతో పలు రకాల వ్యాపార, వాణిజ్య సంస్థలు పోటీపడి భూములను దక్కించుకున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ-వేలంలో 1.98 ఎకరాల గోల్డెన్ మైల్ స్థలాన్ని COEUS ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎకరా రూ.77.75 కోట్లకు దక్కించుకుంది. దీంతో ఇప్పటి వరకు నాలుగు విడుతలుగా జరిగిన వేలం పాటలో హెచ్ఎండీఏ ఆదాయం గతేడాది కంటే 87 శాతం వృద్ధి సాధించింది.

# హెల్త్ వర్సిటీ ఇంచార్జ్ వీసీగా డా. రమేష్ రెడ్డి

**- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఇంచార్జ్ వీసీగా డా. రమేష్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ రెడ్డి ప్రస్తుతం యాదాద్రి భువనగిరి ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు.గతంలో డీఎంఈగా పని చేసిన విషయం తెలిసిందే. కాగా,అక్రమమార్గంలో విద్యార్థులను పాస్ చేశారని ఆరోపణలు రావడంతో విజిలెన్స్ విచారణ కొనసాగుతున్న క్రమంలో నందకుమార్‌రెడ్డి వీసీ పదవికి రాజీనామా చేశారు. ఐదుగురు విద్యార్థులు అక్రమ మార్గంలో పాస్ అయ్యారని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతున్నది. ఇలాంటి నాటకీయ పరిణామాల మధ్య డాక్టర్ రమేష్ రెడ్డిని ఈ నియామకం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# నియోజకవర్గంలో 12గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

- » జనగామ జిల్లాలో అత్యధిక ఏకగ్రీవాలు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే అయ్యాయి.....
- » ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతోనే ఏకగ్రీవాలు.....
- » గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ ను ఎన్నుకోవాలి
- » నిజాయితీ గల అభివృద్ధి, అవినీతి లేని పథకాల అమలు కోరుకునే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి......







**నేటి తరం జనగాం జిల్లా**
జనగామ జిల్లా పరిధిలో అత్యధిక ఏకగ్రీవాలు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే కావడం చాలా సంతోషమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న 110గ్రామ పంచాయతీలకు 10గ్రామ పంచాయతీలు అలాగే రెండవ విడతలో ఎన్నికలు జరగనున్న ధర్మసాగర్, వేలేరు మండలాలలో 2,గ్రామ పంచాయితీలు మొత్తం 12గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు ధర్మసాగర్ వేలేరు మండలాలలో విత్ డ్రా కు రేపటి వరకు సమయం ఉన్నందున మరిన్ని ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉందని అన్నారు ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులకు తక్షణమే 25లక్షలప్రభుత్వ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు
గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు సర్పంచ్ ను ఎన్నుకోవాలని సూచించారు ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ఏ రకమైన అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని తెలిపారు ఇతర పార్టీల అభ్యర్థులు గెలుస్తే ప్రభుత్వం దగ్గరికి ఎమ్మెల్యే దగ్గరకు రాలేరని దింతో గ్రామ అభివృద్ధి కుంటు పడుతుందని వెల్లడించారు కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని కోరారు ఎమ్మెల్యే కడియం శ్రీహరితోనే అభివృద్ధి జరుగుతుంది అని అనుకుంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తెలిపారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఎక్కడా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు గడిచిన 2ఏళ్లలో ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ వంటి అభివృద్ధి సంక్షేమ పనులు జరుగుతున్నాయని తెలిపారు దేవాదుల ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండో పంటకు కూడా సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు నిజాయితీతో కూడిన అభివృద్ధి అవినీతి లేకుండా సంక్షేమ పథకాల అమలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ నాయకులు, ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ, 04 రోజుల జైలు శిక్ష

- » మద్యం సేవించి వాహనాలు నడిపిన (05) మందికి 50,000/- జరిమానా
- » గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి




**గజ్వేల్ డిసెంబర్ 05, (నేటి తరం)**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 07 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి (05) మందికి 50,000/- రూ జరిమానా,(02) వ్యక్తులకు 04 రోజుల జైలు శిక్ష, విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# నూజివీడు సీడ్స్ కంపెనీలో దొంగతనం చేసిన దొంగలు అరెస్ట్





**ములుగు డిసెంబర్ 05 (నేటి తరం)**
గత నెలలో కొంతకాలంగా నూజివీడు సీడ్స్ కంపెనీలో దొంగతనం చేసిన దొంగలు శుక్రవారం అరెస్ట్ చేశారు ములుగు రూరల్ సిఐ మహేందర్ రెడ్డి , ములుగు ఎస్సై మీడియా సమావేశ నిర్వహించారు వివరాలు తెలియపరుస్తూ కొత్తూరు గ్రామంలోని నూజివీడు సీడ్స్ కంపెనీలో గత కొంతకాలంగా అందులో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, కొందరు ఉద్యోగులు బయటి వ్యక్తులతో కలిసి కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను ఎటువంటి బిల్లులు చెల్లించకుండా 6 రకాల మొక్కజొన్న విత్తనాలు రకాలు 9968 కిలోలు, విలువ రూ: 57,50,000/- దొంగతనంగా బయటకు పంపించినారని, గత నేల29.రోజున ఫిర్యాదు చేయగా కేసు పరిశోధన చేపట్టిన గజ్వేల్ రూరల్ సిఐ పి.మహేందర్ రెడ్డి ములుగు ఎస్ఐ వి. రఘుపతి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసు దర్యాప్తు చేపట్టి కంపెనీలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు బయట వ్యక్తులను గుర్తించి వారిని అరెస్టు చేసినారు. సిఐ మాట్లాడుతూ కేసు దర్యాప్తులో ఉండగా గురువారం రోజునా సాయంత్రం కంపెనీలో సెక్యూరిటీగా పనిచేస్తున్న పందిరి రమేష్ గతంలో పని చేసి మానేసిన పెద్దిరెడ్డి సురేష్ కామారెడ్డి జిల్లా గాంధారి మండలానికి చెందిన బస్సీ యశ్వంత్, సోహెల్ నూజివీడు కంపెనీలో నుండి దొంగతనంగా విత్తనాలు తరలించడానికి కంపెనీ సమీపంలో వేచి ఉన్నారని సమాచారం మేరకు అక్కడకు వెళ్లి వారి పట్టుకుని విచారించగా తాము చేసిన నేరాన్ని అంగీకరించారు. వారితో పాటు కంపెనీలో సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న అశోక్ రెడ్డి d.s. సునా, మనోహర్, శ్రీమంత్ బోయి, నబిన్ లాజిస్టిక్ విభాగంలో పనిచేస్తున్న రాధాకృష్ణ ఇతనితో పాటుగా బండ మైలారంకు చెందిన పెరుగు రమేష్ మహబూబ్ నగర్ కు చెందిన నరేందర్, భూపాలపల్లికి చెందిన ప్రవీణ్, మెదక్ ఫతేనగర్ కు చెందిన నాగరాజు శివలు ఈ నేరంలో భాగస్వామ్యం కలిగి ఉన్నారని అంగీకరించారు వీరిలో ప్రఫుల్ సున, శ్రీమంత్ బోయి, నబీన్ ఒడిశాకు చెందినవారు. ప్రస్తుతం పందిరి రమేష్, పెద్దిరెడ్డి సురేష్ కుమార్, బస్సీ యశ్వంత్, సోహైల్, బస్సీ గణేష్, రాధాకృష్ణ, అశోక్ రెడ్డి, నరేందర్, రమేష్, ప్రవీణ్ పోలీస్ అదుపులో ఉండగా ప్రఫుల్ సున, శ్రీమంతు బోయి, నబిన్, నాగరాజు, శివ మరియు మనోహర్ లు పరారీలో ఉన్నారు. అరెస్టు కాబడిన వ్యక్తుల వద్ద నుండి 3,29,500/- రూ నగదు 12 మొబైల్ ఫోన్లు, మూడు వాహనాలు స్వాదీన పర్చుకొని నిందితులను కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది త్వరలోనే మిగిలిన నిందితులను పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామని జగన్నాథం ను గెలిపించాలి

## - కాంగ్రెస్ పార్టీ యువ నేత దోర్నాల భరద్వాజ్



**గట్టుప్పల నవంబర్ 5 నేటితరం**
గట్టుప్పల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నామని జగన్నాథం ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ యువ నేత దోర్నాల భరద్వాజ్ తెలిపారు.సీరియల్ నెం.5 లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలందరిని కోరారు.గ్రామంలో అందుబాటులో ఉంటూ నిరంతరం అభివృద్ధి కి కృషి చేస్తున్న నామని జగన్నాథం గారిని గెలిపించాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీతో నే గ్రామ అభివృద్ధి సాధ్యమని అన్నారు

# గోవిందపూర్ గ్రామ 4 వ వార్డు గా బరిలో యావపురం పూజిత రాజు గౌడ్

## - స్టూల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి




**వర్గల్ డిసెంబర్ 05,( నేటి తరం)**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గోవిందపూర్ గ్రామ పంచాయతీ నాలుగువ వార్డ్ మెంబర్ గా యావపురం పూజిత రాజు గౌడ్ పోటీలో ఉన్నారు ఈ సందర్భంగా పూజిత రాజు గౌడ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం తెలియజేస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామని ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నాయకుడిగా కాకుండా ఒక సైనికులు గా పనిచేస్తారని మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు గ్రామ పంచాయతీ నిధులు తో నాలుగవ వార్డ్ లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు గోవిందపూర్ గ్రామ ప్రజలారా మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు స్టూల్ గుర్తుకు పై ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

## - రాయపోల్ ఎస్సై మానస



**రాయపోల్ డిసెంబర్ 05,( నేటి తరం)**
గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని రాయపోల్ ఎస్సై మానస హెచ్చరించారు సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు ఈ క్రమంలో గ్రామానికి చెందిన బాణాపురం నర్సింలు తండ్రి ఎల్లయ్య బెల్ట్ షాపులో తనిఖీలు చేపట్టగా, ఇంపిరియల్ బ్లూ 180 ఎంఎల్ 90 బాటిల్స్ ,17,100 రూ, విలువగల మద్యం పట్టుకున్నట్లు చెప్పారు వెంటనే ఆ మద్యంను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు చెప్పారు నరసింహులు పై కేసు నమోదు చేయడం జరిగింది అలాగే మండలంలో ఏ గ్రామంలో అయినా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఇకమీదట ఎవరు కూడా బెల్ షాప్ నిర్వహించి ప్రజల మధ్య గొడవలకు కారణమవొద్దని హెచ్చరించారు

# ఉంగరం గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్


## - అందుబాటులో ఉంట అభివృద్ధి చేస్తా



**గట్టుప్పల.నవంబర్5.నేటితరం:**
గట్టుప్పల.గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ గీత ఇంటింటి ప్రచారం.ఉంగరం గుర్తుకు తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తమకు ఓటెయ్యాలని పలు వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ అందుబాటులో ఉండి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# కాప్రా లో రాత్రి వేళ అక్రమంగా అక్రమ నిర్మాణం.

- మండల తహసీల్దార్ ఆదేశాలు భేఖాతర్...
- నాలా పక్కన అక్రమ నిర్మాణ పనులు ఆపాలని ఆదేశించినా పట్టించుకొని భవన నిర్మాణదారులు...
- యదేచ్ఛగా రాత్రిపూట పనులు చక్కబెడుతున్న నిర్మాణదారులు...





**కాప్రా ప్రతినిధి డిసెంబర్ 5 నేటితరం**
కాప్రా మండల పరిధిలోని రాధిక దమ్మాయిగూడ ప్రధాన రహదారి గణేష్ టెంపుల్ దగ్గరలో నాలాకు ఆనుకుని అక్రమ నిర్మాణం చేపడుతున్నారని పిర్యాదులు వెల్లువెత్తడంతో స్పందించిన కాప్రా మండల ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ రెవెన్యూ అధికారులతో సందర్శించి ఇది ముమ్మాటికీ అక్రమ నిర్మాణమని తేల్చి పనులు ఆపాలని నిర్మాణదారుడిని హెచ్చరించి పనులు పూర్తిగా నిలిపివేసినా లెక్కచేయని భవన నిర్మాణ దారులు, గుట్టు చప్పుడు కాకుండా రాత్రిపూట, ఉదయం పూట పనులు కానిస్తున్న వైనం, వెంటనే అక్రమ నిర్మాణదారుడిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు, సోషల్ వర్కర్లు, స్థానికులు రెవెన్యూ, మున్సిపల్, హైడ్రా అధికారులను డిమాండ్ చేస్తున్నారు...




# ఇద్దరు భార్యలతో నామినేషన్లు , ఏ భార్యను సర్పంచ్ చెయ్యాలనే సందిగ్ధం లో భర్త

**సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట ప్రతినిధి డిసెంబర్ 5 నేటితరం.**
సర్పంచ్ పదవికి నామినేషన్ లో ఎన్నో ఘటనలు చోటు చేసుకుంటూ ఉన్నాయి. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట%-%భూంపల్లి మండలం జంగపల్లి సర్పంచ్ పదవి జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నవంబర్ నెల 30న తన మొదటి భార్యతో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు వేయించారు. నామినేషన్ పత్రాల్లో ఏవైనా తప్పులు ఉంటే స్క్రూటినీలో ఎక్కడ తొలగిస్తారోనన్న భయంతో రెండో భార్యతో మరో నామినేషన్ వేయించారు. నామినేషన్ల దాఖలు ముగిసే సమయానికి ఈ ఇద్దరే పోటీలో ఉన్నారు. వీరిలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకుంటే సర్పంచ్ పదవి ఏకగ్రీవంకానుంది.

# సాయి ఈశ్వర్ చారీ అంతిమయాత్రలో పాల్గొందాం...

## - తెలంగాణ రాజ్యాధికార పార్టీ




**హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 5 నేటితరం.**
బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసం చేసిన రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా వొంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ చారీ అంత్యక్రియలు శనివారం జగద్గిరిగుట్టలో వారి స్వగృహం నందు జరగనున్నాయి.ఈ అంతిమయాత్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు అందురూ హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా పార్టీ ప్రతినిధులు పిలుపునిచ్చిరు రేపు రాష్ట్ర నలుమూలల నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఉదయం 9 గంటల వరకు జగద్గిరిగుట్టకి రావాల్సిందిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు



## ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై వ్యక్తులపై కేసు నమోదు

**మర్కుక్ డిసెంబర్ 05 నేటి తరం**
ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తూ ఆలయాల వద్ద చేరికలను చేపట్టిన పలువురు వ్యక్తుల మీద మర్కుక్ ఎస్ఐ దామోదర్ కేసు నమోదు చేశారు. ఎన్నికల నియమాల ప్రకారం ఆలయాల వద్ద, పాఠశాలల వద్ద, ఇతర ప్రభుత్వ భవనాల సమూహంలో ఎలాంటి ప్రచారాలు, చేరికలు నిర్వహించకూడదని గురువారం రోజునే సర్పంచ్ అభ్యర్థులకు తెలియజేయడం జరిగిందని శుక్రవారం రోజున ఇట్టి సమావేశం ఏర్పాటు చేసినందుకు ఈ చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్సై దామోదర్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ ఉన్నన్ని రోజులు మండల ప్రజలు మండలంలో ముందస్తు అనుమతి లేకుండా చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడ వద్దని సూచించారు

### గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న..

# సీత రాజు యాదవ్.

» మాదాపూర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి..
» టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..
» అభివృద్ధి చేసి చూపిస్తా.. సీత రాజు యాదవ్.

**మాదాపురం (తుర్కపల్లి)డిసెంబర్ 5 నేటితరం**
మాదాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో, ఉన్న సీత రాజు యాదవ్, గతంలో గ్రామ సర్పంచిగా ప్రజలకు సేవలందించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ప్రజల మనసుల్లో స్థానాన్ని ఏర్పరచుకొన్నారు .నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ తన ప్రచారాన్ని ముందుకు నడుపుతూ గ్రామ అభివృద్ధి గ్రామ సమస్యలపైనే దృష్టి సారించి ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల గురించి వారు సమస్యల గురించి వారితో చర్చించి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు ప్రతిరోజు గ్రామంలోని. ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని అభిమానులతో కలిసి ప్రచారం




నిర్వహిస్తున్నారు.మాదాపూర్ గ్రామంలో స్థానికంగా నెలకొన్న సమస్యను పరిశీలిస్తూ సమస్యల పరిష్కారం చేస్తానని హామీ ఇస్తున్నారు. గత గ్రామ ఉపసర్పంచిగా ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, సర్పంచ్ అభ్యర్థిగా నాకు ఓట్లు వేసి గెలిపిస్తే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు ఒక్కసారి గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే మాదాపూర్ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని సీత రాజు యాదవ్ పేర్కొన్నారు.స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలుపరిష్కరించడంలో ముందుంటామన్నారు. గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి, విద్యుత్, రోడ్లు, విద్య, వైద్యం సమస్య అయినా తీర్చుతానని హామీ ఇస్తూ తన గుర్తు టీవీ రిమోట్ ను పట్టుకొని, రిమోట్ కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు ఈ ఇంటింటి ప్రచారానికి ప్రజలు పెద్ద ఎత్తున జన హారతులు పడుతున్నారు ఈ కార్యక్రమంలో మాదాపురం గ్రామం యువజన నాయకులు, నేతలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ బిజెపిలే కారణం..

» బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్.
» ఈశ్వర చారి మృతికి నిరసనగా గాంధీ ఆసుపత్రి వద్ద ధర్నా ఆందోళన..
» 42 శాతం రిజర్వేషన్లు అన్యాయం చేసినందుకే బీసీ బిడ్డ ఆత్మహత్య....
» రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిలే ఈ హత్య కు బాధ్యత వహించాలి...
» బీసీ ద్రోహుల పార్టీలైన కాంగ్రెస్ బిజెపిల నాయకుల ఇండ్లను ముట్టడిస్తాం..
» బాధిత ఈశ్వర కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించాలి..
» జాజుల శ్రీనివాస్ గౌడ్

**సికింద్రాబాద్ ప్రతినిధి డిసెంబర్ 5 నేటితరం**
గాంధీ ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ సహకార సంఘం అధ్యక్షు డు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ తాటికొండ శ్రీనివాస్ చారిలను పోలీసులు అరెస్టు చేశారు ఈఅరెస్ట్ పై బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారి కి మద్దతు





గా ఉదయం నుండి గాంధీ ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్న వందలాదిమంది మంది సంఘాల కార్యకర్తలులి సాయి ఈశ్వర చారి మరణం వార్త తెలుసుకొని ఆందోళన ఉధృతం చేస్తూ గాంధీ ఆసుపత్రి వద్ద బయట ఇచ్చిన వందలాదిమంది బీసీ సంఘాల కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించిన జాజుల శ్రీనివాస్ గౌడ్
ఆందోళన చేస్తున్న

బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందాన్ని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ తరలించిన పోలీసులు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ
సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ బిజెపిలే కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు
42% రిజర్వేషన్లు అన్యాయం చేసినందుకే సాయి ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నారు అని తీవ్ర ఆరోపణలు చేశారు
ఇది ముమ్మాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హత్యలిజాజుల
ఇది ముమ్మాటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన హత్యేనని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలే ఈ హత్యకు బాధ్యత వహించాలి అని డిమాండ్ చేశారు
రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ నిరసన లు చేయాలని రాష్ట్రంలోని బీసీ సంఘాల నేతలందరికీ పిలుపునిచ్చారు.సాయి ఈశ్వర్ మృతి తోటైన కేంద్రం రాష్ట్రం ప్రభుత్వాలు దిగి రావాలి అని పేర్కొన్నారు.సాయి ఈశ్వర్ మృతి పై పార్లమెంట్లో చర్చ జరగాలిఅని
బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఈ పార్లమెంటు సమావేశాల్లో నే ఆమోదించాలి అని పేర్కొన్నారు
తక్షణమే సర్పంచ్ ఎన్నికలు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.బీసీ ద్రోహూల పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల నాయకుల ఇండ్లను ముట్టడించాలని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు
కాంగ్రెస్ బిజెపిలలో ఉన్న బీసీ నేతలు తమ పదవులకు రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు
సాయి ఈశ్వర కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు
సాయి ఈశ్వర చారి మృతిపై అఖిలపక్ష పార్టీల వైఖరి ప్రకటించాలి అని జాజుల శ్రీనివాస్ గౌడ్, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీసీ సంఘం నేతలు శ్రీనివాస్ గౌడ్ తో పాటు విశ్వకర్మ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు
ఆందోళన చేస్తున్న వందలాదిమంది బీసీ ఉద్యమకారులను హైదరాబాద్ నగరంలో బొల్లారం తిరుమలగిరి అంబర్పేట ఉప్పల్ పోలీస్ స్టేషనులకు తరలించారు

## ఏసీబీ వలలో అడిషనల్ కలెక్టర్

### - ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 నేటితరం.**
హనుమకొండఅడిషనల్ కలెక్టర్, ఇన్చార్జి డీఈ వో గా ఉన్న వెంకట్ రెడ్డిని ట్రాప్ చేసిన ఎసిబి.. పుత్తూరు హై స్కూల్ అనుమతి పునరుద్ధరణకు 60000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ.. ఆయనతోపాటు జూనియర్ అసిస్టెంట్ మనోజ్ ను కూడా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు.. హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఏసీబీ వలలో చిక్కారు.. జిల్లా అడిషనల్ కలెక్టర్ గా కొనసాగుతూ ఇంచార్జ్ డి ఈ ఓ గా ఉన్న వెంకట్ రెడ్డి ఓ పాఠశాల విషయంలో లంచం తీసుకుంటుండగా ఎసిబి వలపన్ని పట్టుకున్నట్లు తెలిసింది..



## అమెరికా..బర్మింగ్‌హామ్‌లో భారీ అగ్నిప్రమాదం

### - ఇద్దరు తెలుగు విద్యార్థుల మృతి ...



**అమెరికా ప్రతినిధి డిసెంబర్ 5 నేటితరం**
బర్మింగ్‌హామ్ లోని అపార్ట్‌మెంట్ కంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం.. అపార్ట్‌మెంట్ కంప్లెక్స్‌లో నివసిస్తున్న పదిమంది తెలుగు విద్యార్థులు.. హఠాత్తుగా చెలరేగిన మంటలతో ఉక్కిరిబిక్కిరైనా విద్యార్థులు.. అపార్ట్‌మెంట్‌లో ఫైర్ ప్రారంభమై కాసేపటిలోనే ఘాటైన పొగ .. విద్యార్థులు శ్వాస తీసుకోలేక భయంతో అరుపులు.. లోపల చిక్కుకుపోయిన 13 మంది విద్యార్థులను బయటకు తీసుకొని వచ్చిన అగ్నిమాపక సిబ్బంది ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలింపు.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాద్ చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి.. మృతి చెందిన వారిలో చెందిన ఉడుముల సహజ రెడ్డి, కూకట్ పల్లి కి చెందిన మరొక విద్యార్థి మృతి.. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులుగా గుర్తింపు..

### సాయి ఈశ్వర చారి కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం..

# జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత

» కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకొని ఇల్లు కట్టించాలి..
» బీసీ బిల్లుకు చావు పరిష్కారం కాదు పోరాడి సాధించుకుందాం.
» కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే ఈ ఉద్యమ నాయకుడు మృతి
» బీసీ బిల్లు చివరి దశలో ఉంది ప్రజా ఉద్యమాల ద్వారానే బిల్లు సాధ్యం..

**హైదరాబాద్ ప్రతినిధి జగద్గిరిగుట్ట డిసెంబర్ 5 నేటితరం**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి భౌతిక ఖాయానికి శు క్రవారం జగద్గిరిగుట్టలనీ మృతుని నివాసము లో నివాళులర్పించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఈ సందర్భంగా
సాయి ఈశ్వర్ చారి భార్య, తల్లి, పిల్లలను ఓదార్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు
సాయి ఈశ్వరాచారి ని బతికించుకోలేకపోయాం .. ఇది చాలా



బాధాకరమైన విషయం ఆమె మదనపడ్డారు బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీనత కారణంగా ఇలా చేశాడని చెబుతున్నారు.
కేంద్ర, రాష్ట్రాల ద్రోహంపై మనం కొట్లాడాలి. కానీ ఇది సరైనపంథా కాదు. అని ఆమె పేర్కొన్నారు
తెలంగాణ ఉద్యమంలోనే అనేక మందిని కోల్పోయాం. మళ్లీ అలాంటి సంఘటన జరగకుండా పోరాడి సాధించుకుందాం
బీసీ రిజర్వేషన్లను బరిగీసి కొట్లాడి సాధించుకుందాం. అని పిలుపునిచ్చారు
ప్రాణాలు ఇవ్వటం మాత్రం సరికాదు. ఆమె అన్నారు
ఒక అక్కగా చేతులు ఎత్తి మొక్కి చెబుతున్నా. బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం. అని పేర్కొన్నారు



గత రెండేళ్లుగా మనం కొట్లాడుతున్నాం.అందరి సమిష్టి పోరాటం కారణంగా బీసీ బిల్లులు వచ్చాయి. అని గుర్తు చేశారు
రాష్ట్రపతి వద్ద బిల్లులు ఉన్నాయి. ప్రజా పోరాటాల ద్వారా వాటిని సాధించుకుందాం. అని అన్నారు
బీసీ బిల్లు ఘటం చివరి దశలో ఉంది. ప్రజా ఉద్యమాల ద్వారానే బిల్లు సాధ్యమవుతుంది. అని ఆమె స్పష్టం చేశారు
సాయి ఈశ్వరాచారి కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం.
ఆయనకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు
సాయి ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు కట్టి ఇవ్వాలి. అని వాళ్ల తమ్ముడికి ఉద్యోగం ఇస్తే కుటుంబాన్ని చూసుకుంటాడు.
మళ్లీ చెబుతున్నా. చావు అనేది సొలుష్యన్ కాదు. ఆ వైపు ఆలోచన చేయవద్దని కోరుతున్నా. నని ఆమెపేర్కొన్నారు
ఖచ్చితంగా బీసీ బిల్లు సాధిస్తామని హామీ ఇస్తున్నాను అని ఆమె పేర్కొన్నారు
ఈశ్వరాచారి మరణం దురదృష్టకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి కానీ ఆమె ప్రార్థించారు.
స్వర్ణకారులు తమ లక్ష్యం పట్ల ఎంతో కమిట్ మెంట్ తో ఉంటారు. అమీర్ తెలంగాణ ఉద్యమంలో కూడా శ్రీకాంతా చారి ప్రాణాలు అర్పించాడు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమం కోసం జీవితాన్ని ఫణంగా పెట్టారు. అని అని అన్నారు,ఈశ్వరాచారి కూడా స్వర్ణకారుల వృత్తి చేశాడు. బీసీ బిల్లు కోసం ప్రాణాలు అర్పించాడు.
అయితే ప్రాణాలు ఇచ్చే పంథా సరికాదని విజ్ఞప్తి చేస్తున్నా. అని ఆమె స్పష్టం చేశారు
ఈ కార్యక్రమంలో జాగృతి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బ్రేకింగ్ న్యూస్ బీసీ రిజర్వేషన్ల పేరిట మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - నిండు ప్రాణాన్ని బలి చేసిన 42 శాతం రిజర్వేషన్లు

**సికింద్రాబాద్బీపీర్జాదిగూడ క్రైమ్ బ్యూరో డిసెంబర్ 5 నేటితరం.**
స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కేవలం 17 శాతమే రిజర్వేషన్లు ఇచ్చిన రేవంత్ రెడ్డి మనస్తాపం చెంది పెట్రోల్ పోసుకున్న సాయి ఈశ్వర్ బీసీ రిజర్వేషన్ల కోసం పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూసిన సాయి ఈశ్వర్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని నిన్న తీన్మార్ మల్లన్న పార్టీ ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న సాయి ఈశ్వర్....



## సాయి ఈశ్వర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే తలసాని

- జనాభాలో సగభాగం ఉన్న బీసీలు ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం..
- బీసీ బిడ్డలు ఆవేశాలకు గురై బలవన్మరణాలకు పాల్పడవొద్దు - మాజీ మంత్రి ఎంఎల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.

**సికింద్రాబాద్ ప్రతినిధి డిసెంబర్ 5 నేటితరం**



బీసీ రిజర్వేషన్ల కోసం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకొని, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి ఈశ్వర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి,

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సాయి ఈశ్వర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన తలసాని శ్రీనివాస్ యాదవ్ సాయి ఈశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందించాలి 42 శాతం రిజర్వేషన్ మిమ్మల్ని ఎవరు అడిగారు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ ప్రభుత్వం మోసం చేశారు అధికార పార్టీ నేతల దౌర్జన్యాలకు నిర్మల్ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్త రవీందర్ ఆత్మహత్య చేసుకున్నాడు నల్లగొండ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్తను మంత్రి కోమటిరెడ్డి అనుచరులు కిడ్నాప్ చేసి మూత్రం తాగించారు ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిధిలోని 28కి 25 గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం ఎలా అయ్యాయి? జనాభాలో సగభాగం ఉన్న బీసీలు ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం బీసీ బిడ్డలు ఆవేశాలకు గురై బలవన్మరణాలకు పాల్పడవొద్దు - తలసాని శ్రీనివాస్ యాదవ్

# అందోలును అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ..

– జోగిపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల





**నేటితరం , సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని జోగిపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ, తన కూతురు త్రిష మణికంఠల పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వారి జన్మదినోత్సవ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. జోగిపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె ఆధ్వర్యంలో రోగులకు చీరలు, పండ్లను పంపిణీ చేశారు. తండ్రి కూతుళ్ళ పుట్టినరోజు వేడుక సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడి ఆశీస్సులు వారికి ఉండాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దేరి రెండు సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ఎన్నో పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు జోగిపేట అనుపమతో పటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పల్లెల్లో జోరుగా గ్రామపంచాయతీ పోరు



**నేటితరం, సంగారెడ్డి ప్రతినిధి:**
కొనసాగుతున్న గ్రామపంచాయతీ పల్లెపోరులో భాగంగా ఎన్నికల ప్రచారం సంగారెడ్డి జిల్లాలో హొరాహొరీగా జరుగుతుంది. ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సయ్యద్ అభేద బేగం, సంగమేశ్వర్ గౌడ్ లు బరిలో నిలిచారు. మొదటి విడత ఈనెల 11వ తేదీ ఎన్నికలు పోలింగ్ ఉండడంతో ఎన్నికల ప్రచారం ఇంటింటా జోరుగా కొనసాగుతుంది. బరిలో నిలిచిన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు పార్టీ అభ్యర్థి ఇద్దరు ఇద్దరే ఒకరు యువ నాయకుడు కాగా, మరొకరు మాజీ సర్పంచ్ ఇద్దరు కూడా గ్రామంలో మంచి పట్టున్న వ్యక్తులే. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ మాకు మంత్రి గ్రామస్తుల మద్దతు ఉందని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపు నాదంటే నాదే అనే ధీమాను సైతం వారు వ్యక్తం చేశారు. సర్పంచ్ గా గెలుపొందితే ఈ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతామని అంటున్నారు. గ్రామంలో మరింకెన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు. ఇది ఇలా ఉండగా ఒక్కసారి యువకునికి అవకాశం ఇవ్వండని సంగమేశ్వర్ గౌడ్ కోరుతుండగా రెండోసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అబేధా బేగం అంటున్నారు. ఇక ఓటర్ మహాశయులు ఎవరని ఆదరిస్తారో వేచి చూడాల్సిందే.


## బొమ్మరం గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తా బొమ్మరం గ్రామ ఓటర్లు మళ్ళీ నన్ను

- సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించండి
- గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- సర్పంచ్ అభ్యర్థి మట్టెల శంకర్



**నేటితరం వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 5**
మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తాజా మాజీ సర్పంచ్ మట్టెల శంకర్ సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు.వివరాల్లోకి వెళ్తే మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామానికి చెందిన మట్టెల శంకర్ స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బొమ్మారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల నామినేషన్ల కౌంటర్లో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మట్టెల శంకర్ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి తమ కుటుంబం నుండి సర్పంచ్ గా గెలిచి గ్రామాభివృద్ధికి తోడ్పడ్డామనీ గ్రామంలో అన్ని సామాజిక వర్గాలను సమన్వయంతో కలుపుకొని గ్రామాభివృద్ధికి శాయశక్తుల కృషి చేశామనీ,గ్రామ ప్రజలు ఈసారి కూడా తమకు సర్పంచ్ గా ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా నామినేషన్ వేయడానికి గ్రామ ప్రజలందరూ తమకు ధైర్యాన్నిచ్చి తోడుగా వచ్చిన అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నాకు ఓటు వేసి గెలిపించాలని మీడియా ద్వారా కోరారు.

## రష్యా నుండి భారత్ ఏఐ సదస్సుకు నిపుణుల హాజరు: భారత్‌కు పుతిన్ మద్దతు



భారత్–రష్యా వ్యాపార ఫోరమ్‌లో పాల్గొన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. ఫిబ్రవరి 19–20 తేదీల్లో ఢిల్లీలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'కు రష్యా ప్రతినిధి బృందాన్ని పంపుతామని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ ఏఐ సదస్సుకు రష్యా హాజరుకానుండటం రెండు దేశాల మధ్య సాంకేతిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
ఉక్రెయిన్ యుద్ధం, పాశ్చాత్య ఆంక్షల నేపథ్యంలోనూ భారత్‌తో సత్సంబంధాలను కాపాడుకుంటూ ఏఐ వంటి భవిష్యత్ ఉన్న టెక్నాలజీల్లో రష్యా కలిసికట్టుగా ముందుకు సాగాలని పుతిన్ సంకల్పం స్పష్టమైంది.
ఈ సమిట్‌లో ప్రపంచ దేశాలతోపాటు రష్యా పాల్గొనడం వల్ల గ్లోబల్ ఏఐ గవర్నెన్స్‌లో భారత్ పాత్ర మరింత బలపడనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఘనంగా జోగిపేటలో మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు









**నేటితరం, సంగారెడ్డి, అందోల్ ప్రతినిధులు:**
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీశైలం దేవస్థానం నుండి వచ్చిన వేద పండితులు సంగారెడ్డి లోని వైకుంఠపురం ఆశ్రమానికి వచ్చిన వేద పఠన విద్యార్థులు వచ్చి ఆశీర్వచనాలు మంత్రికి అందించారు. ఉదయం నుండి మంత్రి దామోదర్ రాజనర్సింహ అభిమానులు నివాసానికి తండోప తండాలుగా తరలివచ్చి వారి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిగా అభిమానులు తరలివచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ఓపికగా అభిమానులను కలిశారు. వారితో కలసి సంబరాలు జరుపుకున్నారు. జన్మదిన కేకు లను కట్ చేసి తన సంతోషాన్ని అభిమానులతో పంచుకున్నారు. అనంతరం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో పర్యటించారు. తన పుట్టినరోజు సందర్భంగా జోగిపేటలో ఉన్న కస్తూరిభా బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేజీబీవీ, నర్సింగ్ విద్యార్థినీలతో కలసి కేకు కట్ చేశారు. విధ్యార్థినిలతో కలసి భోజనం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా విద్యార్థినులకు భోజనం సైతం వడ్డించారు. బాలాజీ హాస్పిటల్ వారి అద్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును , బ్లడ్ డొనేషన్ క్యాంపులను మంత్రి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా కార్యకర్తలు , అభిమానులు జోగిపేటలోని శ్రీరామ గార్డెన్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిల్స్ ను పంపిణి చేసారు. జన్మదిన వేడుకలకు తరలివచ్చిన వేలాది మంది అభిమానులు, నాయకులు నాయకులు కార్యకర్తలు, జోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఏర్పాటుజోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఏర్పాటు చేసిన గజమాలతో మంత్రి దామోదర్ రాజనర్సింహాను సత్కరించారు. భారీ బర్డే కేక్ ను తరలివచ్చిన అభిమానుల సమక్షంలో మంత్రి దామోదర్ కట్ చేశారు. తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, రాష్ట్ర చైర్మన్ గిరిధర్ రెడ్డి , మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్, సంగారెడ్డి జిల్లాల గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు సుహాసిని రెడ్డి, అంజయ్య , మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డి, కొప్పుల లక్ష్మి శేషా రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , నియోజక వర్గ ముఖ్య నాయకులు , అభిమానులు పాల్గోన్నారు.

# ఈశ్వర చారి మృతికి దుద్దిళ్ల శ్రీధర్ బాధ్యత వహించాలే...

- బీసీల జీవితాల్లో వెలుగుల కోసమే ఈశ్వర చారి ప్రాణాలు అర్పించిండు
- బీసీలు అబివృద్ది చెందకుండా అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీ
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






**నేటితరం ప్రతినిధి మంథని డిసెంబర్ 5**
బీసీల కోసమే మానీఫెస్టో రాస్తున్నఅని ప్రగల్బాలు పలికిన మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఈశ్వరా చారీ మృతికి బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్‌ల విషయంలో ఆత్మహత్య చేసుకుని వీరమరణం పొందిన ఈశ్వరా చారీ మృతికి సంతాపం తెలుపుతూ శుక్రవారంసాయంత్రం మంథని పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 81శాతం ఉన్న బీసీల జీవితాల్లో వెలుగులు రావాలని, విద్య ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్ రావాలని ఒంటిపై కిరోసిన్ పోసుకుని తన ప్రాణాలను అర్పించిన సాయి ఈశ్వరచారీ మృతికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం సాధించుకున్నా అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం మూలంగా కాంగ్రెస పార్టీని నమ్మిన బీసీలు ఇప్పటికిఅణిచివేతకు గురవుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రంగంలో అభివృద్ధి చెందకుండా దేశంలో బీసీలను నిర్వీర్యం చేస్తూ ముందుకువెళ్తున్న కాంగ్రెస్ పార్టీని అర్థం చేసుకున్న మేధావులు నోరు విప్పకపోవడం మూలంగానే ఈశ్వర చారి వంటివాళ్ల మరణానికి కారణమనే విషయాన్నిప్రతి ఒక్కరు గమనించాలన్నారు. 1953లో కాకా ఖలేల్కర్ కమీషన్, బీపీ మండల్ కమీషన్‌ను తుంగలో తొక్కిన కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు బీసీలను అణగతొక్కడం ఆనవాయితీగా మారిందన్నారు. నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ రేవంత్‌రెడ్డివరకు బీసీలను అణిచివేయడంలో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన వివరించారు. ఎన్నికలకు ముందు బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్‌లు ఇస్తామని మోసం చేశారని ఇందులో మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ కారణమన్నారు. ఇందులో నాడు నెహ్రూ ఇందిరాగాంధీ అయితే నేడు దుదిళ్ల శ్రీధర్ ఒక్కటే సామాజిక వర్గమన్నారు. ఎక్కువ శాతం ఉన్న బీసీలను సర్పంఛ్ ఎంపీటీసీలకే పరిమితం చేస్తున్నారని, సీఎం, పీఎం కుర్చీలకు వస్తారని అణిచివేస్తున్నారని ఆయన వాపోయారు. ఆనాడు మానీఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ల శ్రీదర్ ఈ కులంలో పుడుతా అనుకోలే ఈ కులంలో పుట్టినా మీకోసం మానీపెస్టో రాస్తున్నా అని ప్రగల్బాలు పలికిండని అన్నారు. మొదటగా ఎంబీసీ కార్పోరేషన్ పెడుతా అని బీసీలను వాడుకున్నడని, బీసీల రిజర్వేషన్ పక్కకు పెడితే ఒక్క కార్పోరేషన్ వేయలే ఒక్క కాంట్రాక్టర్‌లలో రిజర్వేషన్ కల్పించలేదన్నారు. బీసీ రిజర్వేషన్‌లు అంటే పార్లమెంట్‌కు పోయి రావాలే కానీ మీ చేతిలో ఉన్న విద్య ఉద్యోగాలు, కాంట్రాక్టులలో రిజర్వేషన్‌లలో ఇస్తానని ఇవ్వలేదన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ ఓటేసే యంత్రాలుగా ప్రజలను చూస్తన్నరే తప్ప ప్రజలకు మంచి జరుగాలే అభివృద్ధి చెందాలని ఆలోచించలేదని ఆయన అన్నారు. ఈశ్వరచారీ మృతికి కారణమైన మానీఫెస్టో చైర్మన్, రాష్ట్ర ముఖ్యంత్రి మర్డర్ కేసు పెట్లాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలను వాడుకుని ఒక చావుకు కారణమైన వాళ్లు ఈ సమాజానికిసమాధానం చెప్పాలన్నారు. కానీ చనవిపోయి సాధించేది ఏమీలేదని బతికి మన ఓటు విలువ బలం గొప్పతనాన్ని చాటిచెప్పాలని ఆయన హితవు పలికారు. పేద వాడైనా కోటీశ్వరుడైనా తన ఓటు హక్కును సీక్రెట్‌గా వినియోగించుకోవాలని ఆనాడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అందిచారని గుర్తుచేశారు. దేశమంతా బీసీలకు వాడుకుని అధికారం చేజిక్కించుకోవాలని చూసిన కాంగ్రెస్‌కు బీహార్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు.ఆనాడు తెలంగాణ కోసం శ్రీకాంత చారీ ప్రాణ త్యాగం చేస్తే ఈనాడు బీసీల కోసం ఈశ్వర చారి త్యాగం చేశారని, ఆయన త్యాగం వృదా పోదని

# తలకొండపల్లి రిపోర్టర్ రాజేందర్ గుండెపోటుతో మృతి

– నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతలు..



**నేటితరం ప్రతినిధి రంగారెడ్డి,డిసెంబర్ 05:**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెట్రో ఈవినింగ్ దినపత్రిక రిపోర్టర్ తకేలపల్లి రాజేందర్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన వయసు 42 సంవత్సరాలు. రాజేందర్ కు భార్య, ముగ్గురు చిన్నపిల్లలు.గత ఏడేండ్లుగా రిపోర్టర్ గా పనిచేస్తున్న రాజేందర్ కు శుక్రవారం తెల్లవారుజామున గుండెనొప్పి రావడంతో చికిత్స కోసం కల్వకుర్తిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో కన్వీనర్ పులిపలుపుల ఆనందం, రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యుజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ తదితరులు రాజేందర్ స్వగ్రామం గట్టు ఇప్పలపల్లి గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్ళి రాజేందర్ బౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో అనారోగ్య సమస్యలతో అనేకమంది జర్నలిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారని, అయినా కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల జర్నలిస్టులకు వైద్యం అందక చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్పొరేట్ ప్రైవేటు ఆసుపత్రిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ కార్యదర్శి తిరుపతి సబ్యులు సహాయ కార్యదర్శి తూర్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలుకు ప్రభుత్వం సంసిద్ధం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**నేటితరం తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/కొమరిపాలెం):**
రైతు పండించిన ప్రతి గింజ కొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 3,350 కోట్లు ధాన్యం నిమిత్తం రైతులకు చెల్లించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బిక్కవోలు మండలం కొమరిపాలెం రైతు సేవా కేంద్రంలో ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ సీజన్లో ఒక ఎకరానికి 156 కేజీలు యూరియా వాడవలసి ఉందని దానికి అదనంగా మూడు నాలుగు రెట్లు యూరియా వాడటం వల్ల ఆహారం విషతుల్యం మౌతుంది, ఖర్చు పెరుగుతుందని ఆదాయం తగ్గుతుందని అన్నారు. ఎక్కడ యూరియా కొరతలేదని కృత్రిమ కొరత సృష్టించడానికి వైసిపి నేతలు ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. వ్యవసాయ, నీటిపారుదల, రహదారులు,భవనాల శాఖ ఉనికే లేకుండా వైసిపి ప్రభుత్వ హయాంలో చేశారని ఎమ్మెల్యే వ్యంగ్యంగా అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, విద్య వ్యవస్థ,ధాన్యం కొనుగోలు వంటి ఏ విషయం పైన అయినా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరం అయితే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే సత్తి

**నేటితరం తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/మార్కండేయ పురం):**




జ్ఞాపకాలను పంచుకోవడానికి, బంధాలను బలోపేతం చేసుకోవడానికి, ప్రేమను పంచడానికి ఒక అద్భుతమైన సమయమని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మార్కండేయ పురంలో అనపర్తి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే సత్తి పాల్గొని ప్రసంగించారు. అనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డికి బొకే అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వారా కుమారి, ఎంపీటీసీ బండారు శ్రీను, కానూరి కృష్ణ, తేతలి బుల్లి రెడ్డి, మాదాబత్తుల శంకర్ బాబు, మల్లిడి సోమిరెడ్డి, మల్లీ గోపి తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి


**నేటితరం,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
నియోజకవర్గ కేంద్రం అనపర్తి ద్వారంపూడి బుల్లెమ్మాయి జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో రూ.23.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన లైబ్రరీ భవనం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా పథకం కింద ఏర్పాటు చేసిన లైబ్రరీ భవనం,రూ.7.16 లక్షలతో ఏర్పాటు చేసిన పాల్ (పిఏఎల్) ల్యాబ్, ఐటీసీ, 1977-78 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు



భాగస్వామ్యంతో రూ.9 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి సొసైటీ చైర్మన్,మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), పోతంశెట్టి సుభాషిని, ప్రసాద్ రెడ్డి ఇంకా పలువురు ఎన్డిఏ నేతలు పాల్గొన్నారు.

## రూపాయి-రూబుల్ ధీమా: డాలర్‌కు భారీ ఎదురుదెబ్బ!

న్యూఢిల్లీ: భారత్-రష్యా మధ్య వాణిజ్య చరిత్రలో కీలక మలుపు! రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశంలో సంచలన ప్రకటన చేశారు.



"ఇరు దేశాల మధ్య 96 శాతం వాణిజ్య లావాదేవీలు ఇప్పుడు రూపాయి-రూబుల్‌లోనే జరుగుతున్నాయి. డాలర్ ఆధారిత చెల్లింపులు కేవలం 4 శాతానికే పరిమితమయ్యాయి" అని పుతిన్ వెల్లడించారు.
2024లో రెండు దేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయి 68 బిలియన్ డాలర్లకు చేరింది. 2030 నాటికి ఈ మొత్తాన్ని 100 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో రూపాయి-రూబుల్ చెల్లింపు విధానాన్ని మరింత బలోపేతం చేస్తున్నాం.
అమెరికా ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి భారత్‌కు చమురు, ఇతర ఇంధన సరఫరా అడ్డంకులు లేకుండా కొనసాగుతుందని పుతిన్ హామీ ఇచ్చారు. రూబుల్‌లో రుణాలు, రూపాయిలో చెల్లింపులతో ఉమ్మడి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు కూడా వేగం పుంజుకుంటున్నాయి.
డాలర్ ఆధిపత్యానికి సవాల్ విసురుతూ ప్రపంచ వాణిజ్యంలో బలమైన వాణిజ్య వ్యవస్థకు బీజం పడుతున్న ఈ ఒడంబడిక, భవిష్యత్ ఆర్థిక పటంపై గణనీయమైన మార్పులకు దారి తీస్తుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

# కుత్బుల్లాపూరా... కబ్జాలాపూరా...?




- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రాతినిథ్యం వహిస్తున్న కుత్బుల్లాపూర్ లో 100 పడకల ఆసుపత్రి కూడా నిర్మించాలేరా...
- జగద్గిరిగుట్ట బస్సు డిపో, మెడికల్ కాలేజీ ఏర్పాటు కలేనా...?
- కబ్జాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లెవా...?
- పరికి చెరువు కబ్జాపై నోరు విప్పని హైడ్రా రంగనాథ్
- కుత్బుల్లాపూర్ లో జనం బాటలో కల్వకుంట్ల కవిత ఫైర్..

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ను కాస్త కబ్జాలాపూర్ గా పేరు మారిస్తే బాగుటుందేమోనని ఇక్కడి కబ్జాలు చూస్తే అర్థం అవుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జనం బాటలో భాగంగా శుక్రవారం జాగృతి బిసి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఆధ్వర్యంలో శాపూర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆసుపత్రి సిబ్బంది, రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గాజులరామారంలో గల పరికి చెరువును, సూరారం లోని లింగం చెరువును పరిశీలించి చెరువు అక్రమణలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మల్లంపేటలో జాగృతి లోకి నూతనంగా చేరిన వారికి ఆమె కండువా కప్పి జాగృతి లోకి



ఆహ్వానించారు. చర్చి గాగిల్లాపూర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను జాగృతి నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ... 60 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన పరికి చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 62 ఎకరాలు ఉంటే ఇప్పుడు మాత్రం 16 ఎకరాలకు కుదించుకుపోయిందని చుట్టు పక్కల వాళ్లు చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టారని తెలిసిందని అగ్రహం వ్యక్తం చేసింది. పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారని ఈ కబ్జా ల తతంగం లో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారన్నారంది. ఇప్పటికీ కూడా ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు చూస్తే ఎఫ్టీఎల్ లో ఉన్నట్లు చూపిస్తున్నాయని,
ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారని ఇది గతపాలకుల, అధికారుల అలసత్వం అని ఏద్దేవా చేసింది.? ఎఫ్టీఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తీసేసిందని, హైడ్రా కమిషనర్ కచ్చితంగా దీనిపై చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఇక్కడి ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి బీఆర్ఎస్ లోకి వచ్చారు. రేపు ఎక్కడ ఉంటారో తెలియదన్నారు. ఆయన అండదండలతోనే చెరువుల కబ్జాలు జరిగయన్నారు. పేదవాళ్ల ఇళ్లే కాదు, పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చేస్తామని మెసేజ్ ఇవ్వాలన్నారు. గత ఎన్నికల్లో జగద్గిరిగుట్ట బస్సు డిపో ను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చిన ప్రజాప్రతినిధులకు ఇప్పటి వరకు ఏర్పాటు చేసే సోయిలేదా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. మెడికల్ కాలేజీ మంజూరైన దానిని ఏర్పాటు చేసే దమ్ము కూడా ఇక్కడి నాయకులకు లేదా అని ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి పేదలకు అందజేయాలని డిమాండ్ చేసింది. ప్రజల పక్షానే జాగృతి పోరాటం చేస్తుందని... పేదలకు న్యాయం చేయకుండా మోసం చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాగిడి వెంకటరామిరెడ్డి, అధికార ప్రతినిధి పడాల మనోజ్, శీలం వీరేందర్, సీతారాం, సంధ్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి పాటుపడతా..

-గెలిపిస్తే గ్రామ ప్రజలకు సేవకురాలిగా ఉంటా
-ముస్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి పడిగే జ్యోతి

**నేటితరం అందోలు ప్రతినిధి:**
ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యమైన ఎన్నికలంటే గ్రామపంచాయతీ ఎన్నికలే పల్లె సీమలకు గుండెకాయ లాంటివవి. రాష్ట్రానికి సీఎం ఎలాగో గ్రామపంచాయతీలకు సర్పంచులు ప్రథమ పౌరులుగా చెప్పుకుంటాం. సర్పంచులు గ్రామానికి పెద్దదిక్కుగా చెప్పుకోక తప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం దాటిన పోయిన ఎన్నికలు జరగడంలో ఆలస్యం జరుగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఉన్నత న్యాయస్థానాలు తీర్పునివ్వడంతో గ్రామపంచాయతీ సమర పోరు శ్రీకారం చుట్టారు. చివరకు ఎన్నికల దశకు చేరుకుంది. స్థానిక ఎన్నికల్లో విద్యావంతులకు, యువతకు అవకాశం ఇవ్వాలనే వాదనలు గట్టిగా



వినిపించాయి. ఇదే కోవాలో సంగారెడ్డి, మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామంలో విద్యావంతురాలైన పడిగే జ్యోతి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీగా డప్పు బాలమ్మ ఉన్నారు. ముస్లాపూర్ గ్రామంలో గులాబీ దళం గుబాలిస్తుంది. ఈ గ్రామంలో గులాబీ దళం నుండి బరిలోకి దిగిన విద్యావంతురాలు పడిగె జ్యోతి శుక్రవారం ఇంటింటా తన ప్రచారాన్ని జోరుగా



నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులుగా ఉన్నారని, ప్రజలందరూ నన్ను ఆదరించి ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపిస్తే నిరుద్యోగ సమస్యతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి, జిల్లా సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి గ్రామ అభివృద్ధికి రావాల్సిన నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె భరోసానిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆమెతోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# ప్రభుత్వ ప్రచార వేదికగా రైతన్నా..మీ కోసం

– అబద్దాలలో ఆరితేరిన ముఖ్యమంత్రి: మాజీ ఎమ్మెల్యే సత్తి

**నేటితరం తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
అరచేతిలో వైకుంఠం చూపించి, అబద్దాలతో మోసం చేసి రైతు చెవిలో పూలు పెట్టడంలో ఆరి తేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు రైతన్నా-మీకోసం అంటూ గొప్పలు చెప్పుకునేందుకు వేసిన ఎత్తుగడలు విఫలమయ్యాయని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల వ్యవసాయ శాఖ నిర్వహించిన రైతన్నా-మీకోసం ప్రభుత్వ ప్రచార వేదికగా మారిపోయిందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంతోపాటు పంచసూత్రాలు లక్ష్యంగా కార్యక్రమం రూపొందించి ప్రజా ప్రతినిధులు అందరూ ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించిన ప్రస్తుత పరిస్థితుల్లో గిట్టుబాటు ధరలు లేక ఆవేశంతో రగిలిపోతున్న అన్నదాత వద్దకు వెళితే ఆగ్రహం తప్పదని కూటమి నేతలు భావిస్తున్నారని దీంతో రైతుల గడపలు తగ్గడానికి కూటమి నేతలు భయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. రైతులకు సీఎంఆర్ ద్వారా ధాన్యం బస్తాకు రూ.1800 రావాల్సి ఉండగా రూ. 1400 నుండి 1450 వరకు మాత్రమే వస్తుందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెట్టిన చాలా మంది రైతులకు అనేక కారణాలతో పథకం దూరమైందని, ఇటీవల తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్నప్పటికీ పరిహారం అందించలేదని సత్తి పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతన్నకు వెన్ను దన్నుగా నిలిచామని మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

# ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం... పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**నేటితరం ప్రతినిధి కూకట్పల్లి**
తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట, ప్రతి వేదిక ఘంటసాలను స్మరించుకునే ఉంటుందని, ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం అని పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర్లు తల్లి బి. కృష్ణమ్మ స్మృత్యర్థం, ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలను కూకట్ పల్లి ప్రెకాస స్టూడియోలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆరెకపూడి గాంధీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి,కళ పత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట, ప్రతి వేదిక, ప్రతి గుడిలో ఘంటసాల పాటలు మారుమ్రోగుతూనే వుంటాయని , ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం, ఘంటసాల పాటలు అజరామరం అని కొనియాడారు.
ఘంటసాల పాటలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని, అలసిన మనసును సేద తీరుస్తాయని అన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన సీనియర్ పాత్రికేయులు



వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడుగా కూడా గుర్తింపు పొందడం అభినందనీయం అన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎన్ని సార్లు విన్నా తనివి తీరదని, ఘంటసాల పాడిన పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడు అని, ఇన్నేళ్లు అయినా ఘంటసాల స్వరాన్ని మించిన స్వరం మరొకటి రాలేదన్నారు. తెలంగాణలో మూడు దశాబ్దాల పాత్రికేయుడిగా తనదైన గుర్తింపు పొంది మంచికి మారుపేరుగా నిలిచిన జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి కళ పత్రిక ప్రత్యేక సంచిక విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జర్నలిజం, గానం రెండూ ప్రాణం అన్నారు. ఘంటసాల, బాలూ పాటలు ఇష్టమని, అందుకే ప్రత్యేక సమయం కేటాయించి సంగీత విభావరి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి కడారు వెంకటరెడ్డి, ఎసిపి వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం నేత తేళ్ల హరికృష్ణ, తదితరులు పాల్గొని ఘంటసాలకు, బి.కృష్ణమ్మ కు నివాళులు అర్పించారు. జర్నలిస్ట్ వెంకటేశ్వర్లును అభినందించారు. ప్రెకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గాయకులు రవివర్మ, బి. వెంకటేశ్వర్లు, లాలయ్య, పి.శ్రీనివాసరావు, రాధికాశర్మ తదితర 20 మంది గాయకులతో ఎనిమిది గంటల పాటు జరిగిన ఘంటసాల పాటల విభావరి అలరించింది.




# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తల తగదు

త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుదన్న దగ్గుబాటి నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అనుకోకుండానే జీవించేస్తాం

కథల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తూ.. ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది అందాల తార కీర్తి సురేశ్. ఇటీవలే 'రివాల్వర్ రీటా'తో తెరపై మెరిసిందీ భామ. ఈ క్రైమ్ కామెడీ కథలో తుపాకీ చేతపట్టి తనదైన స్టైల్‌లో అభిమానుల్ని ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి కామెడీ జానర్‌లో నటించడం గురించి పంచుకుంది. "కామెడీ అనేది అత్యంత కష్టమైన భావోద్వేగం. ఎందుకంటే ఒకరిని నవ్వించడం అనేది అంత సులభమైన విషయం కాదు. కానీ ఈ సినిమాలో నేను పోషించిన పాత్ర నా వ్యక్తిత్వానికి చాలా దగ్గరగా ఉంటుంది. ఈ జానర్‌లో పనిచేయడం మంచి అనుభవం. మీరు ఒత్తిడిలో ఉన్నప్పుడు ఇలాంటి చిత్ర షూటింగ్‌లో పాల్గొంటే రిఫ్రెషింగ్‌గా అనిపిస్తుంది. ఓ పది సార్లు పేపర్లను చదువుతూ.. సంభాషణల్ని రిహార్సల్స్ చేసే సినిమా కాదు ఇది. అనుకోకుండానే ఇలాంటి కామెడీ సినిమాల్లో జీవించేస్తాం" అని చెప్పుకొచ్చింది కీర్తి. ప్రస్తుతం ఆమె ఖాతాలో 'కన్నెవెడి' అనే సినిమా ఉంది.



# అఖండ-2కు ఓవర్సీస్ థియేటర్స్ డోర్స్ క్లోజ్





అఖండ 2 రిలీజ్ పై మద్రాస్ కోర్టులో వాదనలు ప్రారంభమయ్యాయి. ఒకవేళ తీర్పు 14 రీల్స్ కు అనుకూలంగా వచ్చినా కూడా అఖండ 2 రిలీజ్ కాకపోవచ్చు. విషయం ఏంటంటే అన్ని సమస్యలను పరిష్కరించుకుని, ఈ సాయంత్రం నాటికి సినిమాను విడుదలకు సిద్ధం చేసినా అది కేవలం ఇండియాలో మాత్రమే చేయగలరు. ఓవర్సీస్ లో అఖండ 2 కు కేటాయించిన థియేటర్స్ ను హాలీవుడ్ మూవీస్ కు కేటాయించారు.చాలా పరిమిత ప్రదేశాలలో కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్స్ తప్ప బిగ్గెస్ట్ చైన్ థియేటర్స్ ను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు ఈ వారం దొరకవు. ఇప్పటికే అఖండ 2కి కేటాయించిన చాలా షోలు 'జూటోపియా 2' మరియు 'వికెడ్: ఫర్ గుడ్' కేటాయించి బుకింగ్స్ కూడా స్టార్ట్ చేసాయి. ఇప్పుడు ఆ స్క్రీన్స్ లో కొన్ని షోస్ అయిన తిరిగి అఖండ 2 కు కేటాయించడం అనేది డిస్ట్రిబ్యూటర్స్ కు కష్టతరమైన పని అవుతుంది. అక్కడి డిస్ట్రిబ్యూటర్స్ సజావుగా విడుదల చేయాలనుకుంటే సినిమాను ఒక వారం వాయిదా వేయాలి. వారికీ అదే బెస్ట్ ఛాయిస్ గా కనిపిస్తోంది. ఒకేవేళ ఓవర్సీస్ ను కాదని ఇండియా వారీగా రిలీజ్ చేస్తారా అంటే అది అసలు జరగని పని. సో ఇప్పుడు మేకర్స్ కు ఉన్న బెస్ట్ డేట్ అంటే డిసెంబర్ 12. ఆ డేట్ మిస్ అయితే డిసెంబర్ 19 నుండి 'అవతార్: ÷ర్ అండ్ యాష్' థియేటర్లలోకి వస్తుంది. అప్పుడు అఖండ 2కి ఓవరీస్స్ లో తగిన స్క్రీన్‌లను పొందడం పంపిణీదారులకు కష్టమైన పని అవుతుంది.

# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో

'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు.




ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.




# తేరే ఇష్క్ మే తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.



# జపాన్‌లో బాహుబలి ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన క్రేజ్‌ను విదేశాల్లో నిరూపించాడు. జపాన్‌లో జరిగిన 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన ప్రభాస్, అక్కడ అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్ము రేపుతున్నాయి. ఈ ఫోటోలలో ప్రభాస్ కనిపించిన కొత్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు చూడని స్టైలిష్ అవతారంలో కనిపించిన డార్లింగ్, జపాన్ అభిమానులను మాత్రమే కాదు, ఇండియన్ సినీ లవర్స్‌ని కూడా షాక్‌కి గురి చేశారు. ప్రభాస్ తాజా లుక్ చూసిన అభిమానులు.. ఈ లుక్ స్పిరిట్‌ది అయి ఉంటుందేమో అని అంటున్నారు. జపాన్ ఫ్యాన్స్‌తో ప్రభాస్ ఆప్యాయంగా మాట్లాడిన వీడియోలు, ఫోటోలు జపనీస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో మరోసారి 'బాహుబలి' మేనియా కనిపిస్తోంది. ఇటీవల బాహుబలి ది ఎపిక్ చిత్రం ఇండియాలో విడుదలై మంచి టాక్ అందుకుది. బాహుబలి రెండు పార్ట్‌లని ఒక పార్ట్‌గా చేసి బాహుబలి ది ఎపిక్ పేరుతో విడుదల చేశారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ పాన్-ఇండియా ప్రాజెక్టుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. ఆర్మీ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం ప్రభాస్ కొత్త లుక్ ట్రై చేస్తున్నాడనే ప్రచారం వినిపిస్తోంది.మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. సందీప్ వంగా సినిమా కోసం ప్రభాస్ మరింత రగ్గడ్, ఇ÷-టనెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడా? అంటూ అభిమానులు అనుమానిస్తున్నారు.ప్రభాస్ కొత్త ఫోటోలు షేర్ అయిన కొన్ని గంటల్లోనే వేలాది లైక్స్, రీట్వీట్లతో రచ్చ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఈ లుక్‌ను చూసి మైమరిచిపోతున్నారు.

## పుష్ప-2 విడుదలకు ఏడాది ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్

# విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు.'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




Edited..Printed published and owned by BOMMA PRAVALLIKA and printed at RK PRINTERS HNo .1-7-210/2 Kamla Nagar khapra ECL opposite bus stop HYD 62 Medchal malkhajgiri Telangana and publisher at North Kamla towers flat No 402 North Kamla Nagar near registration office Kapra ECIL Hyderabad Medchal malkajgiri 500062 Telangana editor BOMMA AMARENDER RNI title code: TELTEL.09496..Call 8074671575, email pravallika netha22101988@gmail.com